మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition



## ఈ ఐదు ప్రశ్నలకు బదులేది?

1. జగన్ కేసుల్లో రోజువారీ విచారణ కోరుతున్న ఈడీ, సీమెన్స్ ప్రభుత్వ నిధుల మళ్లింపులో పూర్తి బాధ్యతను గుర్తించేందుకు ఏం చేసింది?
2. రూ.54.74 కోట్ల ఆస్తులను జప్తు చేసిన ఈడీ, ప్రభుత్వ స్థాయిలో నిధుల విడుదల నిర్ణయాలను ఎలా పరిశీలించింది? చంద్రబాబు పాత్ర లేదన్న నిర్ధారణకు ఏ ఆధారాలు ప్రాతిపదికగా నిలిచాయి?
3. జగన్ గతంలో ఫిర్యాదు చేసిన బొల్లినేని శ్రీనివాస గాంధీపై తర్వాత వరుస కేసులు నమోదైన నేపథ్యంలో, 2017 నాటి ఫిర్యాదుపై కేంద్రం ఏం చేసింది?
4. రూ.2 వేల కోట్లకు పైగా అనుమానాస్పద లావాదేవీలను గుర్తించినట్లు 2020లో ప్రకటించిన ఐటీ శాఖ దర్యాప్తులో తుది ఫలితాలేమిటి? ఎన్ని కేసులు పరిష్కారమయ్యాయి? ఎంత మొత్తం రాబట్టారు?
5. చంద్రబాబుకు 2023లో జారీ అయిన రూ.118 కోట్ల ఐటీ షోకాజ్ నోటీసు ఏమైంది? తుది ఉత్తర్వులు వచ్చాయా? ఆ లావాదేవీలపై ఇతర దర్యాప్తు సంస్థలు ఏ నిర్ణయాలు తీసుకున్నాయి?

Main Edition
11 Oct 2026 Page No. 4